



"అమ్మాయీ, రాధా! రాధా!!"

"వొస్తున్నా, నాన్నా!"

"ఆయాసం వొచ్చిందే, తల్లీ"

"మందు తెస్తున్నా, నాన్నా!"

"అయ్యో అయ్యో"

ఎలాగైనా లేచి కూర్చోవాలని మరో సారి ప్రయత్నించాడు, కాని, మోచేతుల మీదికి లేచేసరికే ఆయన జర్జరశరీరాన్ని ఆయాసం ఆక్రమించుకుంది సర్వ నాడులూ శక్తి ఉడిగి పోయినై సగం వొరిగిన చెట్టు చిన్న దెబ్బతో సాంతం నేలకూలినట్టు వెనక్కు-దిండుమీదకు-వాలిపోయాడు

గుండెలమీది చేతులు గజగజా వణికి పోతున్నై గుప్పిళ్లు బిగించి అదిమి పట్టుకోవాలని ఆయన ప్రయత్నం కాని, వ్రేళ్లు వాటి స్వాధీనం తప్పటంవల్ల వణుకు మరింత యెక్కువయింది

నోట మాట రాదు 'అమ్మాయీ', అని ఎన్నో మారులు లోపల్లోపలే గొణుక్కున్నాడు నియమం తప్పిన నిశ్వాసలో కలిసి ఆ మాట తనకే వినబడలేదు

ఇవ్వాళా? నిన్నా?—తను మంచాన పడిన మూడు నెలల్లో యిలా యెన్నో మారులు విఫల ప్రయత్నం చేశాడు ఆయాసం కొని తెచ్చుకున్నాడు

తనంత తాను లేచి కూర్చున్న రోజులు వ్రేళ్ళమీద లెక్కపెట్టవచ్చు - ఇన్నాళ్లనుంచి తన్ను కంటికి రెప్పలా కనిపెట్టి వున్నది రాధ మాత్రమే ఆమె సాయం లేనిదే ఇటు కాలు అటు కదల్చలేడు రోజూ మొత్తంలో యెప్పుడో వొకసారి కూర్చోబెడుతుంది రాధ వెన్నున ఆనుకుని వెనక్కు పడిపోకుండా కనిపెటి వుంటుంది అదైనా ఆయాసం రాని వొక్షణం మాత్రమే

ఎప్పుడు అన్నం వండుకుంటుందో ఆధరువు చేసుకుంటుందో కంచంలో పెట్టుకున్న అన్నం తినబోతే మెతుకైనా నోటి కెక్కదు ప్రాణం లేని ప్రతిమలా అక్కడే అలాగే, కూచుండిపోతుంది ఎంతసేపో ఆమెకే తెలీదు కెరటాలుగా పొంగి పొరలివస్తున్న దుఃఖంలో ఆమె మనస్సు సుడి తిరిగిపోతుంది

ఎంత ప్రయత్నించినా గడచిన జీవితం మరపుకు రాదు ముందుగతి ఏమౌతుందో అది ఊహా కందని విషయం

'తను - నాన్న' ఈమాట తల్చుకుని తల్లడిల్లిపోతుంది వొళ్లంతా గరిపొడుస్తుంది వెన్నుమీద ఛెళ్లున చరిచినట్లవుతుంది, రక్తం గడ్డకడుతుంది శరీరం మొద్దయిపోతుంది - ఎంతసేపటికి తెలివి వస్తుందో మరెంత సేపటికి జీవశక్తి చైతన్యం కలిగిస్తుందో

వెనక్కు చూసుకుంటే శూన్యం వెక్కిరిస్తుంది వికృతంగా, భయదంగా - కన్నీరు గుండెలమీంచి దిగజారి వుంటుంది

'అయ్యో ఏమిస్తున్నా కావుల్ను పిచ్చి మొద్దును' అని తనను తానే సముదాయించుకో జూస్తుంది పైటచెంగుతో కళ్లద్దుకుని, గుక్కెడు మంచినీళ్లు తాగి పొడారిపోయిన పెదిమలు తడుపుకుంటుంది

ఇంతలోకే 'అమ్మాయీ', అని నాన్న పిలుస్తాడు చెయి కడుక్కు త్వరగా వెళ్లిపోతుంది

ఆ అన్నం అక్కడే చీమలు పట్టి చిందరవందరగా అయిపోతుంది —

ఈ తీరున రోజులు గడుస్తున్నై అయినా అన్నీ దిగమ్రింగుకుని తన కర్తవ్యం నిర్వర్తించుకుంటోంది రాధ

ఎలాగో తమాయించుకుని నాన్న పిల్చిన కొద్ది క్షణాలకే యివతలకు వచ్చింది

కళ్లు మూసుకునే పడివున్నాడు నాన్న ఆయాసం అతిశయించటంవల్ల నోరు దానంతట అదే తెరుచుకుంది 'నాన్నా' అని పిల్చింది మామూలుగా నాన్న మూలిగినట్టున్నాడు, గొంతులో గురగుర, మంది

రోజూలా కాగు నాన్నను చూస్తే ఇవ్వాళ యేడుపు వస్తోంది ఎందుకనో?

వో క్షణం తలుపుచాటుకు వెళ్లి కళవళంగా ఏడ్చేసింది రాధ పెద్దగా మూలిగాడు నాన్న

"మాత్ర మింగు, నాన్నా!" అన్నది రాధ దగ్గరగా వచ్చి

ఏదో లోకంలోనుంచిలా కళ్లు తెరిచి చూశాడు నాన్న

"వద్దయ్యా" అన్నట్టు కనులతో సౌంజ్ఞ చేశాడు నిస్పృహగా పెదవి విరిచి ఊరుకున్నాడు

మాత్ర గొంతులో వేసి గుక్కెడు నీళ్లు పోసింది రాధ

గుండెలమీద రాయమన్నట్టు చేత్తో రాచి చూపించాడు నాన్న

ఆయాసం తగ్గుతున్న కొద్దీ నరాలకు కొంత బలం చేకూరుతోంది అటూ ఇటూ కదులుతున్నాడు

మళ్లీ లేచావు కావున్ను ఆయాసం వొచ్చింది చూడు!–అన్నది రాధ గుండెల మీద రాస్తూ

"అమ్మయ్య కొంత అడాయించుతోంది అన్నాడు నాన్న మాట పెగుల్చుకుంటూ

"నేను వున్నాగా, నాన్నా! నువ్వు పట్టు బలకంతోన లేచి ఇంత ఆయాసపడడ మెందుకూ?" కొంగుతో నాన్న పెదవులమీద కారిన చొంగ తుడిచింది రాధ

"అమ్మాయీ! ఎంత ఆయాసమొచ్చిందే! అమ్మా! ప్రాణం తల్లడిల్లిపోయింది ఏమవుతుంది ప్రాణమంటే తట్లా పుట్లా? సాంతం అయిపోయిందనే అనుకున్నా"

"వూరుకో, నాన్నా కాసేపు స్థిమితంగా పడుకో కళ్లుమూసుకుని!"

"ఇవ్వాళ నాకేమిటో కడుపులో గుబులుగుబులుగా వున్నదే తల్లీ!"

"ఆయాసం వల్ల నాన్నా! ఎంత ఆయాసం వొచ్చిందనీ!"

"అవునే, అమ్మా, ఎంతసేపని, ఎన్నాళ్లని ఇలా మంచంలో పడుకోనే? ఒక్కసారి లేచి కూచుందామంటే, దానమ్మకడుపు కాలా–ఒక్కసారి కూచోనివ్వకూడదుటే? కూచోడానికి మొహం వాచిపోయినట్టుందే, తల్లీ! ఇదుగో నా గుండెల్లో చెయి పెట్టి చూడు ఎలా కొట్టుకుంటున్నాయో

"వల్లగింజవాసయినా కాళ్లు కదల్చలేనుగదా, పొద్దున నువ్వు ఎట్టా పడేసి వెళ్లావో అంతే

"అమ్మాయీ ఈ రోగం వచ్చినవాళ్లు బతకడం కష్టమమ్మా!" గొంతులో స్వరం సన్నగిలింది రాధ మొహంవంక తదేకంగా చూస్తున్నాడు

"నువ్వు కూడా అధైర్యపడితే ఇంక ఎవరు చెప్తారు నాన్నా, మనకి?"

"ఏం చెయ్యమన్నావే తల్లీ రాయంటి ముండాకొడుకుని నాకే రావాలి యీ రోగం? ఎన్నడైనా దగ్గూ, పడిశం ఎరుగున్నానా? పొలంలో పడి ఎంతపని చేసుకుపోయినా, చాలి అంటూ వుండేదా? బస్తాలుబస్తాలు బంతుల్లాగా యెగరేసుకుపోయేవాళ్లం! నాకు ఈ రోగం రావడమేమిటే, తల్లీ! తల్చుకుంటే నవ్వొస్తుంది

"నువ్వు ఎన్నైనా చెప్పు, ఇవాళ నా గుండెల్లో 'పీచుపీచు' మంటూనే వుంది చూడు నేను బతుకుతానంటావా?"

నాన్న మాటలు వింటూంటే రాధకు కడుపులోంచి దుఃఖం ఉవ్వెత్తున పొంగుకు వస్తున్నది కాని, నాన్న యెదట ఏడిస్తే అధైర్యపడిపోతాడు తనను సముదాయించబోయి ఆయన లేస్తే ఆయాసం వొచ్చి పడుతుంది

ఈ ఇంట్లో నాన్నా తను మూడో మనిషి యెవరు వచ్చి తనను ఓదార్చుతారు? పళ్లు బిగపట్టుకుని వొణుకుతున్న పెదవులు చేత్తో కప్పెట్టుకుంది నాన్నవంక రెప్ప వాల్చకుండా చూస్తోంది

ఒకసారి ఆవలించి గుండెలు అదిమి పట్టుకున్నాడు నాన్న "అమ్మాయీ ఇటు చూడు! నేను దిగులుతో కుమిలి చచ్చిపోతున్నానే! ఏం జెయ్యనూ నేను ఏం జెయ్యగలను?—" విచారంతో ఆవేదంతో వొక్కసారి కళ్లు మూసుకుని 'అబ్బా' అని బాధగా మూలిగాడు

"దిగులెందుకు, నాన్నా? ఇప్పుడు ఏం కావాలి?" నాన్నకు ధైర్యం చెప్పేవుద్దేశంతో మాటాడుతోందన్నమాట కాని, వెల్లువలుగా పొంగి పొర్లివచ్చే దుఃఖాన్ని దిగమ్రింగలేక పోతోంది రాధ గొంతులో తెలసంత్రుకల తుట్టి అడ్డంపడినట్లుగా వుంది మాట పెగిలిరావటం లేదు

"నాకేం కావాలమ్మా మహా బతికితే ఇంకో రెండు గంటలు అయిపోయిందమ్మా! భూమిమీద నాకు ఋణం తీరిపోయినట్లే తోస్తోంది"

"ఏం మాటలు, నాన్నా, ఇవి? ఇప్పుడే వస్తానుండు" రాధ ఒక్కనిమిషమైనా అక్కడ నిలవలేకపోయింది చివాల్న లేచి ఇంట్లోకి వెళ్లిపోయింది పిచ్చిదానిలా వంటింట్లో తిరుగుతూ ఎంతసేపో యేడ్చింది గుండె చెరువయేలా కాని, కొన్నియుగాలు ఇలా యేడ్చినా మూడో వ్యక్తి యెవరూ రాదు తన్ను తానే ఓదార్చుకోవాలి ఈ సంగతి నాన్నకు తెలిస్తే ఆయన లేవడానికి ప్రయత్నిస్తే అమ్మో ఈ భయంకర పరిణామానికి తనే కారణమైతే ఇన్నాళ్లూ తను చేసిన చాకిరీ అంతా వొక్క నిమిషంలో వమ్మైపోవలసిందేనా?

నాన్న ఏమైనాడో, చటున గుర్తు వచ్చింది కళ్లూ మొహమూ తుడుచుకుని ఇవతలకు వచ్చింది

నాన్న వెర్రిగా చూశాడు రాధవంక తనేదో పెద్ద తప్పు చేసినదానిలా నాన్న వంక చూడడానికే భయపడుతోంది

"అమ్మాయీ, ఇలా రా తల్లీ," నాన్న పిల్చాడు ఆయన గొంతులో ఇన్నాళ్లనుంచీ లేని ఏదో ప్రశాంతభావం వినవస్తోంది

పసిపిల్లలా వెళ్లి ఆయన పక్కలో కూర్చున్నది రాధ చెయిపట్టుకుని భుజం మీద రాస్తూ ఏదో అనుమానం తోచిన వాడిలా కళ్లు విప్పి రాధ మొహంలోకి పరకాయించి చూశాడు నాన్న

"అమ్మా, ఇటు చూడు నావంక చూడు, తల్లీ! ఏం అలా వున్నావేం అమ్మా? చూడు నీ చెవుల దిద్దు లేమైనయ్యే, తల్లీ!" భుజం మీద నిమురుతున్న చేత్తో చెవితమ్మె పట్టుకుని ఏమైనయ్యే, అమ్మా చెప్పవు?" ఆదుర్దాగా ఆవేదనగా అడిగాడు నాన్న

తల్లోనరాలన్నీ వొక్కసారి జివ్వుమన్నట్టయింది రాధకు ఎన్నడూ అడగని వాడు ఈ నాడు ఇలా యెందుకు అడుగుతున్నాడు నాన్న? ఏమీ పాలుపోక గజిబిజి అయిపోయింది రాధ వినీవిననట్టు నటించాలని యత్నించింది మళ్ళీ అడిగాడు నాన్న బుగ్గమీద రాస్తూ

"ఇటు చూడు, తల్లీ! ఏమైనయ్యే చెప్పవు?" ఈ సారి నాన్న గొంతు బొంగురు పోయింది జరిగిన సంగతంతా వొక్కసారి ఊహించుకుని లోలోన కుంగి కృంగిపోతున్నట్టు ఆయన మాటల్లో అంతు లేని ఆందోళన వ్యక్తమవుతోంది

తను దాచిపెట్టినా నాన్న ఎలాగూ గ్రహించాడనుకున్నది రాధ గడచిన వారం సరిగా ఇదే రోజున జరిగిన సంఘటన మనసులో గుప్పుమన్నది ఆనాడు ససేమిరా వద్దని వారించాడు నాన్న ఆయన మనసుకు ఏం కష్టం తోచిందో అటకమీద వున్న రెండు మెట్టనాగటి దుంపలు, ఓ కొయ్య పెట్టె, కూడు కుప్పనూర్పిడి బల్లలు, రెండు [illegible] పళ్లెల్లు రామస్వామిచేత అమ్మించి మందు కొనిపించాడు

'ఈ నాటితో నా జీవితంలో నేను సంపాయించుకొన్న వన్నీ ఆఖరయినయ్యిలే' ఎంతోసేపు దిగులుగా యేడ్చాడు

వారం గడిచిపోయింది చేతిలో యెర్రయేగానీ లేదు ఇంట్లో వొక బస్తాయికొనైనా లేదు రాత్రంతా యీ విషయమే గజాటుగా ఆలోచించింది రాధ ఏమీపాలుపోలేదు తన దగ్గర మిగిలినవల్లా యీ రెండు దుద్దులు నాన్నకు సలహా చేస్తే ఎలాగూ వారిస్తాడు ఆయన్ను అనవసరంగా హైరానపెట్టడం ఇష్టం లేక ఊద


## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి

యమే రామస్వామికి ఇచ్చిపంపించింది ఆయాసం మాత్రలూ, పప్పు, పోక చేరు బియ్యమూ కొనుక్కు వచ్చాడు మిగిలింది తనకే ఇచ్చిపోయినాడు —

“ఉన్నాయిలే, నాన్నా, ఇప్పుడే తీశాను!” అన్నది రాధ కళ్ళనిండా నీరు నిండడంవల్ల నాన్న మొహం కనిపించడం లేదు గుడ్లు కదిపితే కుంచెడునీళ్లు కారేట్టున్నాయ్ ఏడుస్తోందనుకోకుండా తనకు తానే నిగ్రహం ప్రదర్శించుకుంటూంది

బుగ్గమీద నిమురుతున్న చేత్తోనే కనురెప్పలు రెండూ వొత్తాడు నాన్న జొటజొటా ఆయన గుండెలమీదకు వేడిగా జారి ఇంకిపోయినై

“నాతల్లి, ఇంకా ఎందుకు దాస్తావమ్మా, నువు అంత పనీ చేస్తావని అనాడే అనుకున్నాను నాతో చెబితే వద్దంటానని నువ్వే పంపించావా? వొంటిమీద చిన్న మెత్తయినా లేకుండా అంతా నిలువు దోపిడీ ఈ ముసలి పీనుగకోసం వీడి మందులకోసం” ఆయన గొంతులో నాదం తగ్గుతున్న కొద్దీ కళ్లవెంట నీరు ధారలుగా జారిపడుతోంది పైటచెంగుతో ఆయన కళ్లు అద్దింది రాధ కాని, గుంటలు పడిపోయిన ఆయన కళ్లల్లో ఏ గుహలనించో కుండజల్లా వూరుతూనే వున్నది నరనరాల్లోనూ జీర్ణించిన వాత్సల్యం గుండెల వేడికి వెన్నలా కరిగి కన్నీరై దిగజారుతున్నట్టున్నది

ఆయన ఏదో మాటాడుకుపోతున్నట్టున్నాడు మూగభాషలో పెదవులు కదుల్తున్నాయ్ కళ్లు మూతలు పడినయ్

“నాన్నా” అని పిల్చింది రాధ గుండెలమీద చెయిపెట్టి

కళ్లు తెరచి చూశాడు నాన్న పది తాళ్ల లోతున ఉన్న పాతాళగంగలా ఉండీ లేనట్టు మిలమిల్లాడుతున్నయ్ దించుకుపోయిన నల్లగుడ్లు—

క్షణకాలం నిశ్శబ్దం అలుముకున్నది

“అమ్మాయీ!” అని పిచ్చిగా అరిచి రెండు చేతుల్తోనూ రాధ శిరస్సు తనగుండెల కదుముకున్నాడు నాన్న

రాధకు ఏదో ధ్వని వినబడుతోంది అది యేదీ కాదు నాన్నగుండెల ధ్వని గుండెలు ఇలా కొట్టుకొంటయ్ కావున్ను. తను ఎన్నడూ వినివుండలేదు ఆ మోత

జీవితంలోని కష్టపరంపర, దుఃఖం, ఆవేదన అక్కడ గూడుకట్టుకుని పెరిగి పెద్దవై వెలికి చీల్చుకువచ్చే ఉద్రేకంలో పరస్పరం తన్నుకులాడుకుంటున్నట్టున్నయ్

రాధచెవులకు ఏదో భాష వినబడుతోంది అది జీవితం విలువలను వినిపించే భాష గుండెలలోతు తెలియని అభాగ్య జీవులకు అర్థంగాని భాష అది

నాన్న గుండెలమీద చెవి ఆనించి వింటున్నకొద్దీ తన కేదో మైకం కమ్మినట్టవుతోంది తన శరీరమే తాను మర్చిపోతున్నట్టున్నది

నాన్న మూలిగాడు మెల్లిగా తల యెత్తి చూసింది రాధ నాన్న ఏడుస్తున్నట్టు వెంటనే గ్రహించింది

“పసిపిల్లడిలా అలా యేడుస్తావెందుకు నాన్నా!” అన్నది జారిపోయిన వ్రేలు ముడి సరిచేసుకుంటూ

“ఏం చెయ్యనే, తల్లీ, ఏడవక నే నేం చెయ్యగలను? ఎన్నాళ్లు ఏడ్చినా నేను చేయగలిగిం దేమీ లేదు ఆ రెండువస్తువులూ కూడా అమ్మేశావ్ కదే, తల్లీ! అయ్యో - రెండు చేతులతో మొహం కప్పేసుకున్నాడు నాన్న

“దిగులెందుకు నాన్నా, నీకు జబ్బు నయమయితే ”

వట్టిది వట్టిది- నేను బతకనే, తల్లీ! ఈ రోగం వొచ్చి ఎవరికి నయమయింది?”

“పోనీలే, నాన్నా వాటికోసం విచారించబోకు!” పోయిన వాటిని గురించిన నిస్పృహను వ్యక్తం చేస్తోంది రాధగొంతు దానివెనుక తన కర్తవ్యాన్ని నిర్వర్తించుకున్నానను తృప్తి, జీవిత సర్వస్వాన్ని త్యాగం చేసిన శక్తి పైకి ఉబికి వస్తున్నట్టున్నయ్

“నిన్ను ఎలా విడిచిపెట్టిపోనే, తల్లీ! ఈ పాడులోకంలో నిన్ను చూసే దిక్కెవరు? కాకులకు, గద్దలకు విడిచిపెట్టిపోనా, ఎలా బతుకుతావే, అమ్మా- ఒక్క ముండాకొడుకు దగ్గరకి రాడుకదా! ఉన్నన్నాళ్లూ తిన్నవాళ్లేగాని తిన్న విశ్వాసం వొక్కడికి వున్నదేమో చూశావూ? ఆ రామస్వామి ముండాకొడుకు వొక్కడు- వొదిలిపెట్టలేక పట్టుకు పాకులాడుతున్నాడు”

“మనకు ఎవరూ అక్కర్లేదులే, నాన్నా!”

“నా తల్లీ! నాకోసం బతికించావే నిన్ను ఖర్మం కాకపోతే నీ పసుపూ కుంకుం కూడా యెత్తుకుపోవాలీ!” ఈ మాటలు వినబడీ వినబడనట్టు గొణుక్కున్నాడు నాన్న

ఛెళ్లున వెన్ను చరచినట్టయింది రాధకు- తన అభాగ్యజీవితాన్ని గురించి యెన్నడూ విచారించుకోలేదు నిజంగా తనే ఇక్కడ లేకపోతే నాన్నగతి అమ్మో - రెండు చెవులూ గట్టిగా మూసుకుంది తనలో లయహీనమైన ఏదో నాదం మారోగుతోంది ఉండి వుండి సముద్ర సంఘోషంలా హోరెత్తుతోంది.

ఈప్రపంచంలో తను పుట్టింది నాన్న కోసమే - మరెవరి కోసమూ కాదు గతించిన అభాగ్య జీవితం మరుపుకు రాకపోయినా గడుస్తున్న క్షణంలో ఏదో సంతృప్తి తన కర్తవ్యాన్ని నిర్వర్తించి సఫలం చేసుకొన్న జీవితానందం!

తన జీవితం ఎందుకు ఇలా కాలంతో పందెం వేసుకుని ముందుకు సాగిపోతున్నదో ఈ ప్రపంచంలో మరెవరూ లేరు, తను, నాన్న

“ఏమీ అమ్మ, పోతూపోతూ నిన్ను నా చేతుల్లో పెట్టిపోయిందే, తల్లీ, నేనెవరి చేతులో పెట్టిపోనే, అమ్మా!” నాన్నకు దగ్గు తెర వచ్చింది గొంతులో నరాలు వానపాముల్లా జలగల్లా ఉబ్బినై గుడ్లు తేలవేస్తున్నట్టు భయావహంగా చూశాడు గుండెల్లో రాస్తూ నాన్న కళ్ళల్లోకి కళవళంగా చూసింది రాధ ఓ క్రమాలకి దగ్గు ఆడాయించుకుని నాన్న తిరిగి చెప్పుకుపోతున్నాడు

“ఉండటానికి ఇల్లు కూడా లేకుండా చేశాను ఈ ఘటం దాటిపోయిన మొన్నాడు వాడొచ్చి వేలాం వేసుకుపోతాడు ఈ భూమిమీద నాదీ, అని చెప్పుకోడానికి పూచిక పుల్లైనా మిగల్లేదు నీకు ఏమీ ఆధారం చూపించనే, అమ్మా?”

“గొడ్డుమోతుముండాకొడుకులు కాకపోతే నీకు మనోవర్తి కింద రావలసిన మూడెకరాలూ ఎగవేసి మాకు సంబంధం లేదు


## రు. 100 బహుమానం

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్లవెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి మా ఆయుర్వేద సువాసన “సెంట్రల్ మోహిని ఆయిల్” 60 ఏళ్లదాకా నల్లగా ఉంచును ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తల నొప్పిని కుదుర్చుతుంది కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ 2-8-0 తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి హెచ్చుగ తెల్లబడితే 3-8-0 (మూడు ఒకసారి 9-0-0) తలంతా తెల్లబడితే రు 5-0-0 (మూడు ఒకసారి రు 12) కొనండి ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు 100 బహుమానం పూర్తి విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి.

**Bharat Kalyan Aushadhalaya**

Post Bag No 6725, Calcutta (A P)

# తమ్ముడి చదువు

(16-వ పేజీ తరువాయి)

బడికి వెళ్ళవని మారాముచేస్తే యింకో చిన్న కుర్రాడిని చూసి నవ్వుతాడు కాబోలు చిన్నవాళ్లు పెద్దవాళ్ళవటమూ, పెద్దవాళ్లకు చిన్నప్పటి వుద్దేశ్యాలూ, వూహాలూ మారిపోవటమూ యీ సృష్టి పరిణామానికి ఆశ్చర్యం వేసింది

బూరబుగ్గల మీదుగా కారే జలప్రవా

(19 వ పేజీ తరువాయి)

పొమ్మంటారూ? నేనే బతికివుంటేనా, వాళ్ల దుంపతెగనేసేవాణ్ణి! నేను చచ్చిపోతున్నానే, తల్లీ!

"నాన్న ని న్నొక పక్షినిచేసి పోతున్నాడు ఎలా బతుకుతావే అమ్మా? నీ ఆకలి కనుక్కొని పట్టెడు మెతుకులు నీ కెవరు పెడతారే, అమ్మా!"

తిరిగి ఆయాసం వస్తున్నట్టున్నది గుండెల్లో వేగం హెచ్చుతోంది

"మాత్ర వెయ్యనా, నాన్నా?" అనడిగింది రాధ

"ఇంకా మాత్ర యెందుకు?" నిరాశగా పెదవివిరిచాడు నాన్న కింది పెదవి అడుగున పచ్చగా వున్నట్టున్నది తిరిగి పరీక్షగా చూసింది రాధ తనది పొరపాటు కాదు నిజమే – కళ్లు చూసింది, పచ్చగా వున్నై గాఢరాగా వొళ్లంతా చూసింది పచ్చగా కనబడింది

నాన్న మొహం అంతకంతకూ నిస్తేజమవుతున్నట్టున్నది "మాత్ర తేనా నాన్నా" అని తిరిగి అడిగింది రాధ

నాన్న దానికి సమాధానం చెప్పలేదు

గజగజ వణికి వేలాడిపోతున్న చేతులతో రాధను దగ్గరకి తీసుకున్నాడు "నన్ను కౌగలించుకో, అమ్మా గట్టిగా కౌగిలించుకో నాన్న నిన్ను వదిలి ఎట్ల, దిక్కు లేకుండా వదిలిపోతున్నాడు కౌగిలించుకో, తల్లీ! నాతల్లీ గట్టిగా కౌగిలించుకో! అమ్మా!—

రాధ మొహంలోకే చూస్తున్న యీ నాన్న కళ్లు మజిలీ చేరుకుంటున్న సెలు ఇంజనుగా గుండెల సంచలనం క్రమంగా ఆగి ఆగి ఏకో అయిపోయింది

నాన్నను కౌగిలించుకున్న రాధను కళ్లు చీకట్లు కమ్మినై నాన్నా "హృదంతరాళం చీల్చుకు వెలికి వచ్చిందా జీవితనాదం శూన్యంలో గౌరబడి ఎయిగచిపోయింది—

జంగురుబిల్లి పెంపుడుకూన మొఱకొరిక పారిపోయింది ★

హాన్ని తుడూలపెట్టి తుడుస్తూ పలకా, బలపమూ, వాణీవాచకమూ–వాడి చేతిలో పెట్టి ఒక్కసారి తమ్ముడివంక సంతృప్తిగా చూసి అన్నది అమ్మ—

"ఏమవ మాకురా నాయనా నీ కేమీ భయం లేదులే అన్నాయి వెంటే జాగ్రత్తగా వెళ్లి సాయంత్రం మళ్లా అన్నాయి వెంటేరా నా బంగారు బొబువికదూ ఇంక వెళ్లు

తమ్ముడు పెరిగి పెద్దవాడై, కలెక్టరు వుద్యోగం చేస్తున్ననాడు తాను యెంత ఆనందం పొందుతుందో వూహించుకు కొంటూలు అమ్మ ఒక్కసారి కళ్లు మూసుకుంది తమ్ముణ్ణి నాకు ఒప్పగింతలు పెట్టి జాగ్రత్త అని మరీమరీ చెప్పి సాగనంపింది మమ్మల్ని

స్కూలుకు టయిమయిందని వడివడిగా నడవసాగాను ఇక యేడ్చి లాభం లేదనుకున్నాడో యేమో, చెక్కిళ్ళ మీదుగా కారే ఆఖరు కన్నీటి చుక్కను తుడిచి పలకను రాసి దుఃఖం దిగమింగి, నాతోపాటే పెద్దపెద్ద అంగలు వేస్తూ నడిచాడు తమ్ముడు

ఒక క్లాసులో తమ్ముణ్ణి కూర్చోపెట్టి, మాస్టరుగారికి చెప్పి వెళ్ళాను కొద్దిమంది పిల్లలు మట్టుకు అక్షరాలు దిద్దుతున్నారు ఒకపిల్ల బలపం ముక్కనోట్లో పెట్టుకుని ఒకకన్ను తెరుస్తూమూస్తూ మాస్టరువంక చూస్తూ కూర్చున్నది ప్రక్కనే యింకో చిన్న అబ్బాయి క్రొత్తగా వచ్చాడు కాబోలు పంతులును దెయ్యమో భూతమో అన్నట్లుగా బిత్తరిచూపులు చూస్తున్నారు తమ్ముణ్ణి మాస్టరుగారు మొదటి వరుసలో కూర్చోపెట్టటం చూసి ఏమీ భయపడకద్దనీ గంట అవగానే నేను వస్తాననీ చెప్పి క్లాసు కేసి నడిచాను

మధ్యాహ్నం అమ్మ టిఫినులో పంపిన అన్నము యిద్దరం తిన్నాము తమ్ముడు యేమీ మాట్లాడలేదు సాయంత్రం బడి గంట కొట్టగానే ఒకటవ తరగతి దగ్గరకు వెళ్లాను అప్పటికే పలకా పుస్తకమూ పట్టుకుని నుంచుని వున్నాడు తమ్ముడు

ఎప్పుడూ చిలిపిగా వాగే తమ్ముడు తగని మౌనంగా వున్నాడు ప్రపంచంలో పడవలసిన కష్టాలన్నీపడి విసిగి, వేసారి, చివరకు పరమార్థం కనుక్కొన్న వేదాంతి వలె తలకాయవంచుకుని పెద్ద పెద్ద అంగలు వేస్తూ నడుస్తున్నాడు

"ఎట్లావుంది స్కూలు? " ఏమి చెబుతాడో చూదామని అడిగాను, "బాగానే వుంది" అంత చిన్న వయస్సులో అంత యోచించుపుగా మాట్లాడటం వాడికి యెట్లా చేతనయిందో నాకు యిప్పటికీ ఆశ్చర్యం వేస్తుంది "ఏమిరా అట్లా అంటావు? పంతులుగారు అక్షరాలు దిద్దపెట్టలేదా? అన్నాను విడువకుండా

"దిద్దబెట్టరేమి? ఆయనకు యింకేమి పని వుంది? చిన్న పిల్లలను యేడిపించటం తప్ప? తనను స్కూలుకు పంపించటానికి కారణం నేనే అయినట్లు నావంక కోపంగా చూస్తున్నాడు వీడితో ఆటే మాట్లాడితే బాగుండదని మెదలకుండా నడిచాను అమ్మ నాకు చెప్పినపని–వాడిని వెంటపెట్టుకుని వెళ్లి క్లాసులో కూర్చోపెట్టటం, మళ్లా యింటికి జాగ్రత్తగా తీసుకురావటం నా పని యేదో అయిపోయింది మధ్యన వాడితో వాదన నాకెందుకూ?

తమ్ముడు పలక పట్టుకుని యింటికి రావటం చూసి అమ్మ మురిపెంపడింది కాని వాడి హృదయంలో యెన్ని అగ్ని పర్వతాలు పేల్లన బ్రద్దలవుతున్నాయో యెంత కోపాగ్ని ప్రజ్వరిల్లుతున్నదో – అమ్మకు కూడా బాగా తెలిసి వుండదు పున్నమి చంద్రుడివంటి తమ్ముడి ముఖం చిన్నబోయింది తమ్ముడి ముఖాన మందహాసమే అంకురించలేదు ఆరోజున

అయిదేళ్లు నిండని ప్రక్కయింటి కిట్టు వచ్చారు తమ్ముడితో ఆడుకోవటానికి సైన్సు పారంలో ఊపిరితిత్తుల బొమ్మని వేస్తూ కూర్చుని ఈ చిన్న స్నేహితుల సంభాషణను యీదాలాపంగా వింటున్నాను

"ఇవాళ ఆడుకుందామని వస్తే నీవు లేవు ఎక్కడకు వెళ్లావురా, బాబ్జీ?" కిట్టు అడుగుతున్నాడు తమ్ముణ్ణి

"ఇవాళ నన్ను బడికి పంపించారురా కిట్టూ ఇకనుంచీ నేను చదువుకోవాలిట " తనపుట్టి యేమిటో మునిగిపోయినట్లు చెపుతున్నాడు తమ్ముడు

"అయితే రోజూ వెళతావా?"

"ఆ"

ఇద్దరూ కాస్సేపు మౌనంగా కూర్చున్నారు ఇద్దరూ దిగులుగానే వున్నారు కిట్టులాగా హాయిగా ఆడుకోకుండా ఈ బడి తగలాటము నాకెందుకు వచ్చిందని ఆలోచిస్తున్నాడు తమ్ముడు

బాబ్జీ చక్కగా బడికి వెళ్తుంటే ఆడుకోవటానికి తోడు యెవరూ లేకుండా అస్తమానమూ యింట్లో ఒక్కడూ వుండాలేనని అనుకుంటున్నట్లున్నాడు కిట్టు

స్నేహితులిద్దరూ కోస్పేన్ మార్కు ముఖాలతో ఆడుకోవటానికి వెళ్లారు ఆడుకుంటున్న నవ్వంతా ఒక్కసారి మనసారా నవ్వి పూర్తి అయిన డ్రాయింగుకు షేడ్ చేయటం మొదలెట్టాను

భోజనాలకు కూర్చున్నాము అందరమూ

వంటయింట్లోనుంచీ చిటపటా శబ్దాలు వస్తున్నాయి నాన్నగారు అదేమిటని అడిగారు తమ్ముడు మూతిముడుచుకుని కూర్చుని వున్నాడు అమ్మ అంది—

"ఇవాళ అబ్బాయి బడికి వెళ్లివచ్చాడు కదూ? అందుకని దృష్టి తగిలిందేమోనని కాస్తతీసి పడేశాను"

నాన్నగారు ఒకటే నవ్వు అమ్మదంతా ఒట్టిచాదస్తమట దృష్టీ లేదూ ఏమీ లేదూ అంతా మూఢ నమ్మకమన్నారు ఉప్పూ మిరపకాయలూ తీసిపడేసి మెటికలు విరిచినంత మాత్రాన జబ్బుచేయదని నమ్మటం శుద్ధ తెలివితక్కువన్నారు

నాన్నగారి మాటలు అమ్మకేమీ నచ్చలేదు తమ్ముడికి పెరుగన్నం కలిపిపెడుతూ అన్నది అమ్మ

"దృష్టీలేదు యేమీలేదని అంటారేమిటి? మీరు యీ కాలానికి పుట్టుకొచ్చి యింగ్లీషు చదువుకున్నంతమాత్రాన అనాదినుంచీ వున్న నమ్మకాలూ, ఆచారాలూ-అబద్ధం అవుతాయేమిటి? నిన్న వాళ్ల చిట్టికి పుట్టిన రోజు పండుగచేస్తే చీకటిపడేసరికల్లా జ్వరంతగిలి, వాంతులూ, తలనొప్పి యేన్నో వచ్చాయి పాపం అప్పటికప్పుడు లంబాడి లచ్చిని పిలిపించి దృష్టితీయించి రక్షకట్టిస్తే గంటసేపటికల్లా అన్నీ తగ్గిపోయి పిల్ల యెంత చక్కగా ఆడుకుంటున్నదని? ఇంత దృష్టాంతంగా కనిపిస్తుంటే దృష్టితగలటం అబద్ధం అంటారేమిటి?"

ఇక్కడ ఒక విషయం చెప్పాలసి వుంది లంబాడిలచ్చి, అంటే మావూళ్లో అందరకూ తగనిగురి పసపిల్ల యెవరయినా కొంచెం గట్టిగా యేడ్చినా, ఏ పిల్లవాడయినా చీమిన చీదినా,-వెంటనే లంబాడి లచ్చి దగరకువెళ్లి రక్షకట్టించో, దృష్టితీయించో తృప్తిపడితేనే కాని మనసు కుదుటపడేది కాదు మావూరివాళ్లకు అన్నిటిలోకీ దృష్టి తగిలినట్లయితే అద్భుతంగా కనుక్కుని నివారణ చేస్తుందని ప్రసిద్ధి అసలు దృష్టిదోషమో, లేక యేదయినా యితర జబ్బో యిట్టే కనిపెడుతుంది చిన్నపిల్లలకు యేమాత్రం జబ్బుచేసినా, డాక్టరుకన్నా ముందు లచ్చిదగ్గరకే పరిగెత్తటం అలవాటయిపోయింది లంబాడి లచ్చిహస్తం సిద్ధహస్తం లచ్చిదృష్టి నిసితదృష్టి లచ్చికట్టిన రక్ష శ్రీరామరక్ష

* * *

తమ్ముణ్ణి నిద్రలేపుదామని మేడమీదకు వెళ్లాను వాడు పల్లకిలా పడుకుని చేతులు త్రిప్పుతూ, తనలోతనే యేదో మాట్లాడుకుంటున్నాడు నేను రావటంచూచి ఏమీ ఎరగనట్లు కళ్లుమూసుకుని పడుకున్నాడు వీడు యెట్లాఅయినా స్కూలు యెగకొట్టాలని చూస్తున్నాడని గ్రహించాను దగ్గరకు వెళ్లి వీపుమీద తట్టిలేపాను తమ్ముడు కదలనూలేదు మెదలనూలేదు బెల్లంకొట్టిన రాయిలా పడుకునివున్నాడు

గట్టిగా కదిలిస్తూ, బడికి వేళఅయిందనీ, త్వరగా లేవమనీ పిలిచాను వాడు ఆవులిస్తూ కళ్లు సగం తెరిచి ముఖం సీరియస్‌గా పెట్టి "అన్నాయ్, యివాళ యెంత తలకాయ నొప్పిగా వుందనుకున్నావురా? అమ్మ అబ్బా"-అంటూ మూలగటం మొదలుపెట్టాడు

ఒక్క నిముషంముందు నేను గదిలోకి వచ్చినప్పుడు తమ్ముడి తలకాయనెప్పి యేమయిందో అర్థంకాలేదు నాకు

"తలకాయ నెప్పీ లేదు యేమీ లేదు లేవరా నీ యెత్తులు నాకు తెలుసులే బడి యెగకొట్టటానికి వీల్లేదులే!" అన్నాను పట్టుదలగా

వాడు రౌద్రమూర్తి అయినాడు కళ్లు యెఱ్ఱజేసి కోపంగా నావంక చూస్తూ-"నాకు జ్వరంకూడా తగిలిందిరా నీకేం తెలుస్తుంది? నాకెంత బాధగావుందో నేను లేవలేను అమ్మా" గోడవేపు తిరిగి పడుకున్నాడు

అమ్మ ఆత్రంగా పైకివచ్చి తమ్ముడిమీద వంగి "ఏమిటిరా, నాయనా"-అన్నది

"జ్వరం తగిలిందే అమ్మా తలకాయ పగిలిపోతున్నది కళ్లు మండిపోతున్నవి ఒళ్లంతా నెప్పిపుడుతున్నది అబ్బబ్బా" తమ్ముడి యాక్షనుకు కడుపు వుబ్బేటట్లు నవ్వు వచ్చింది

అమ్మ వాడి తలమీదా పొట్టమీదా చెయ్యివేసి చూచింది 'నిజంగానే వేడిగా వున్నదే' - అన్నది

అది అంతా ఒట్టివేషమనీ, బడి జ్వరమని నేనెంతచెప్పినా, వినలేదు పైగా అమ్మకూ తమ్ముడికీ నామీద కోపం వచ్చింది

త్వరగా కాఫీ కాసియిచ్చి తమ్ముడికి త్రాగించి రమ్మనిపంపింది అమ్మ ఈ దొరగారికి సేవచేయాలి కాబోలు ననుకుంటూ పైకి వెళ్లాను రెండు దిండ్లు బాగా వొత్తిపెట్టుకుని, బ్లాంకెటు కప్పుకుని ఒంటికి వేడి తెప్పిస్తున్నాడు వాడు

ఇంత చిన్నవాడికి యింత ఆలోచనా యిన్ని వూహాలూ యెక్కడినుంచీ వచ్చాయో అనుకున్నాను లంబాడి లచ్చి దగ్గరకు వెళ్లుతూ గన్నేరుచెట్టు విరగపూసింది తమ్ముడి తెలివిలో సగమయినా నీకు రాలేదేమని అడుగుతున్నాయి గన్నేరుపూలు తెలివితేటలూ, ఆలోచనాశక్తీ, యెత్తులు వేయకలిగే నేర్పూ-ఉన్నవాడే బ్రతుకనేర్చినవాడు ఈ సూక్తిని అప్పటికీ యిప్పటికీ మరిచిపోలేదు నేను

లంబాడి లచ్చిని తీసుకువచ్చి పైకి వెళ్లాను తమ్ముడు గోడవేపు తిరిగి పడుకుని గోడకివున్న బొక్కలు వ్రేలితో పెద్దవి చేయటంలో నిమగ్నుడై వున్నాడు వీడి పన్నాగానికీ అమ్మ చాదస్తానికీ తగని కోపం వచ్చింది ఈ సమయంలో నాన్నగారే వుంటే వీడి ఆటలు సాగనిచ్చేవారు కాదు కాని అప్పుడే ఆఫీసుకు వెళ్లిపోవటం మూలాన గ్రంథం యింతవరకూ వచ్చింది

మేము రావటం చూచి చప్పున వెల్లకిలా పడుకుని పెద్దగా మూలగటం ప్రారంభించాడు లంబాడి లచ్చికి తమ్ముణ్ణి చూపించింది అమ్మ ఆ క్రిందటిరోజు స్కూలుకు పంపినామనీ, ఆరోజు తెల్లవారేటప్పటికి జ్వరమూ, తలకాయనొప్పి వచ్చాయనీ, తప్పకుండా దృష్టితగిలి వుంటుందని తనకు అనుమానమనీ, అమ్మ ఒక్క గుక్కలో చెప్పేసింది

తమ్ముడు అందుకున్నాడు "నిన్న వాళ్లే కట్టుదృష్టి తెప్పించాడే అమ్మా నేను బళ్లోకి వస్తున్నానని, వాడు యింట్లోనే కూర్చోవాలని, తనకూడావస్తే బాగుంటుందని అన్నాడే"

వీడి తెలివిచూసి కోపంపోయి నవ్వు వచ్చింది ఇదంతా నాటకమనీ, లంబాడి లచ్చిని పంపివేయమని అరిచాను అమ్మ నావంక చురచురా చూచింది "తమ్ముడికిజ్వరం వస్తే నీకు దిగులులేదేమిరా?" అన్నది

లంబాడి లచ్చి అబ్బాయి చేయిపట్టుకుని చూసింది తమ్ముడి కళ్లల్లోకి సూటిగా చూచింది ఆకాశంకేసి చూచి కాస్సేపు ఆలోచించింది 'నీకేమి జబ్బు, బాబూ?'

అన్నది వాడు తగ్గకుండా బాధలన్నీ యేకరువుపెట్టాడు

లంబాడి లచ్చి తలవూపింది చెవులకు తగిలించిన జూకాలు గలగలమన్నాయి వాడికి దృష్టి తగిలినదీ

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

తేక పోట్టి జ్వరమయినదీ తేల్చుకోవాలి దానికి లచ్చి ఒక పరీక్ష చేస్తుంది ఒక గ్లాసుతో నీళ్ళూ, కొబ్బరినూనే తెస్తున్నది ఆ గ్లాసుడు నీళ్లు తమ్ముడిచుట్టూ త్రిప్పి గదిలో ఒకమూలను కూర్చున్నది ఒక కత్తి తీసుకురమ్మన్నది లచ్చిచేసే పరీక్ష సుప్రసిద్ధమైనది నీళ్ళల్లో రెండు నూనె బొట్లు వేస్తుంది నీటిమీద తేలిన నీటి బొట్లను కత్తితో మధ్యకు వేరుచేస్తుంది అవి రెండూ కలుసుకున్నట్లయితే దృష్టి తగిలినట్లు ఆ పరీక్ష లచ్చికి తెలిసినట్లు ఊరెవరికీ తెలియదు

"కత్తి యెందుకురా అన్నాయ్?" తమ్ముడు బెరుకుగా అడిగాడు

వీడి రోగం బాగా అణచాలనుకున్నాను ఒక్క దెబ్బకి రెండు పక్షులు వీడికి యిప్పుడు చేసిన జబ్బూ పోతుంది ఇక ముందెప్పుడూ యిటువంటి జబ్బు చేయదు

"ఆ కత్తితో నీకు దృష్టి తగిలినచోట కోసి వేస్తుందటరా"

ఆకాశంలోనించి హఠాత్తుగా ఒక పిడుగు వచ్చి యింకో నిముషంలో తలమీద పడుతుందని విన్నవాడుకూడా అంతగా పులిక్కిపడడు చూస్తుండగానే వాడి ముఖంలో నెత్తురుచుక్క లేకుండాపోయింది

"నాకు దృష్టి యెక్కడ తగిలిందిరా అన్నాయ్?" - ఎప్పుడూ లేని ఆప్యాయత వినిపిస్తున్నది వాడి స్వరంలో

"కిట్టు నీకు దృష్టి పెట్టాడు కదరా! అంటే నీ ఒళ్లంతా దృష్టితగిలిందన్న మాట" - వాడి ముఖపైఖరి చూస్తుంటే తెగనవ్వు వస్తుంది

అపర హనుమంతావతారంలాగా ఒక్క గెంతు గెంతాడు తమ్ముడు పెద్దగా యేడుస్తూ పరిగెత్తుతూ అమాంతం అమ్మ వొళ్ళోకి వచ్చిపడ్డాడు "ఏమిరా నాయనా! ఏమి వచ్చిందిరా? నెప్పి యెక్కడరా?" ఆత్రంగా అడిగింది అమ్మ మా రహస్య సంభాషణ అమ్మ చెవిన పడలేదు

భోరున యేడుస్తూ అమ్మకి దణ్ణంపెడుతూ వెక్కిళ్లమధ్య మాటల్ని సాగదీస్తున్నాడు తమ్ముడు

"నాకు దిష్టీలేదు యేమీలేదే అమ్మా! నిజంగా చెప్తున్నానే జ్వరము కూడా తగలలేదే తలకాయనెప్పి, కళ్లు మంటలూ అబద్ధమే నే ఎగతాళికి చెప్పేనే అమ్మా దాన్ని పంపివేయవే"

వెక్కి వెక్కి యేడ్చే తమ్ముడివంకా, ప్రక్కనే గుక్కలుపట్టి నవ్వుతున్న నా వంకా అర్థంకాక చూస్తున్నది అమ్మ లంబాడి లచ్చి చేతిలో కత్తిక్రింద పడిపోయింది తెల్లబోయి చూస్తున్నది

నవ్వు ఆపుకొని తమ్ముడికి జ్వరం లేదనీ, లంబాడి లచ్చిని పంపివేయమనీ చెప్పి దాని చేతిలో ఒక పావలా పెట్టి సాగనంపాను అమ్మకి విషయమంతా తెలిపి చెప్పేవరకూ నామీద కోపం పోనేలేదు తమ్ముడు ఆ రోజల్లాయింట్లో యెవరితోనూ మాట్లాడలేదు.

రాత్రి భోజనాలకు కూర్చున్నాము తమ్ముడిముఖం చిన్నబోయివుంది నోరెత్తి మాట్లాడలేదు కన్నెత్తి చూడనూలేదు స్తబ్ధుగా బుద్ధవిగ్రహంలా కూర్చున్నాడు

"ఇవాళ మా చిన్న అబ్బాయిగారుమౌనంగా వున్నారేం? - నాన్నగారు అడిగారు జరిగిన సంఘటన యెవరూ చెప్పలేదు

"ఇవాళ అసలు వాడు అల్లరే చేయలేదు చక్కగా బడికిపోయి వచ్చాడు" - అన్నది అమ్మ తమ్ముడివంక చూచి నవ్వుతూ.

"చాలా బుద్ధిగా వున్నాడు" - అందుకున్నాను

"నోట్లో ముద్ద దిగమ్రింగి మా యిద్దరి వంకా వోరచూపులు చూచాడు తమ్ముడు

"అంత బుద్ధిమంతుడయినాడా? అయితే యివాళ వర్షం వచ్చినట్లే" - అన్నారు నాన్నగారు

"వచ్చినట్లే కాదు" నిజంగానే వచ్చింది" - అనుకోకుండానే అమ్మ నేనూ అన్నాము

తమ్ముడికి యెప్పుడయినా జ్వరంకాని, తలనొప్పికానివస్తే, ముందుగా చెప్పటానికి యిప్పటికీ జంకుతాడు తమ్ముడు కనిపించినప్పుడల్లా లంబాడి లచ్చి అదోరకంగా చూస్తుంటుంది ★

ప్రమాదరక్షణకు
ప్రశస్తమైనది
భీమా

ఎప్పుడే ప్రమాదం వచ్చేదీ, ఏక్షణం ఎలా ఉండేదీ తెలియని ఈ దినాల్లో
అగ్ని * మోటార్ కారు * కార్మిక నష్టపరిహారం
నౌకా * ఫయిడిలిటీ గ్యారంటి * మొదలైన భీమాలకు
మాతో సంప్రదించండి:

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్
జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"
ఎస్ప్లనేడ్ - మద్రాసు.

Telephone 4241. Telegrams "UNIGEN"

బ్రాంచీలు

విజయవాడ - బెంగుళూరు - బొంబాయి - కలకత్తా
న్యూఢిల్లీ - పాట్నా - హుబ్లి - కొలంబో - సింగపూరు.